స్పా సెంటర్లలో ఆకస్మిక తనిఖీలు

హిమాయత్‌నగర్, మార్చి 22: స్పా సెంటర్లలో నారాయణగూడ పోలీసులు ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఎస్సైలు నరేశ్‌కుమార్, షపీ, శిరీషతో పాటు పోలీస్ సిబ్బంది శుక్రవారం నారాయణగూడ, హిమాయత్‌నగర్, విఠల్‌వాడీ, హైదర్‌గూడ ప్రాంతాల్లో తనిఖీ నిర్వహించారు. ఏడు స్పా సెంటర్లలో లైసెన్స్‌లు, లైటింగ్ సక్రమంగా ఉందా లేదా, రిజిస్టర్‌లో కస్టమర్ల వివరాలు వంటి వాటిని పరిశీలించారు. స్పా సెంటర్లలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

దేవాదాయ భూమిలో కబ్జాల కూల్చివేత

మణికొండ, మార్చి 22: దేవాదాయశాఖకు చెందిన విలువైన భూమిని ఆక్రమించేందుకు నిర్మించిన ప్రహరీలను శుక్రవారం దేవాదాయశాఖ, రెవెన్యూ సిబ్బంది సంయుక్తంగా కలిసి కూల్చివేశారు. కొన్నాళ్లుగా కబ్జాల పరంపర కొనసాగుతుందని, అరికట్టాలని స్థానికులు విన్నవించినా సంబంధిత శాఖ స్పందించలేదు. దీంతో ఏకంగా దేవాదాయశాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేయడంతో ఎట్టకేలకు కూల్చివేతలు చేపట్టారు. మణికొండ మున్సిపాలిటీ నెక్నాంపూర్ పరిధిలోని సర్వే నంబర్లు 112, 116, 125ల్లో 28 ఎకరాల 24 గుంటల దేవాదాయశాఖ భూమి ఉంది. 116లోని రెండెకరాల్లో కొందరు ఫ్రీకాస్ట్ గోడలను నిర్మించారు. దీంతో స్థానికులు సోషల్ మీడియాలో పోస్టు చేసి అధికారులకు ఫిర్యాదులు చేశారు. అయినా స్పందించకపోవడంతో దేవాదాయశాఖ కమిషనర్ ప్రత్యేక చొరవతో శుక్రవారం కూల్చివేతలను చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.

గెలుపే లక్ష్యంగా పని చేయాలి

మణికొండ, మార్చి 22: రానున్న ఎంపీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని హైదరాబాద్ సెంట్రల్ ఇన్‌చార్జి అంజన్‌కుమార్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కె.నరేందర్‌రెడ్డి అన్నారు. మణికొండ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు సి.బీరప్ప అధ్యక్షతన మణికొండ మున్సిపాలిటీ బీజేపీ కోర్ కమిటీ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు.

బీజేపీ పాలనలోనే దళితులపై దాడులు

- ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులతో దళితవాడలను అభివృద్ధి చేయాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాలనరసింహ డిమాండ్

హిమాయత్‌నగర్‌లోని మఖ్దూం భవన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న బాలనరసింహ

హిమాయత్‌నగర్, మార్చి 22: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ హయాంలో దళితులపై తీవ్రస్థాయిలో దాడులు పెరిగాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.బాలనరసింహ విమర్శించారు. శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని మఖ్దూం భవన్‌లో దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) రాష్ట్ర కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దళితుల్లో ఉన్న 59 ఉపకులాలు వారి స్థితిగతులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాట్లాడకపోవడం సిగ్గుచేటని అన్నారు. దళితులను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని, వారి అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవడంలేదని మండిపడ్డారు. ఎస్సీ సబ్‌ప్లాన్ చట్టం నిధులతో దళితవాడలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడుతున్నాయని ఆరోపించారు. దళితుల సంక్షేమం, అభివృద్ధి కోసం అధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఎసీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను వారి సంక్షేమానికే ఖర్చు చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ప్రతి బడ్జెట్‌లో కేటాయించిన నిధులను ఇతర విభాగాలకు మళ్లించకుండా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. నిధులను ఖర్చుచేయకపోతే భవిష్యత్తులో ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్‌కుమార్, నాయకులు ఏసురత్నం, లక్ష్మిపతి, ఆరుట్ల రాజ్‌కుమార్, సహదేవ్, లక్ష్మినారాయణ, వై.ఉషశ్రీ, సుగుణ, రాములు, రవి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు అఖిల భారత పద్మశాలి సంఘం ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి శుక్రవారం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్, సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి, ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం, కోశాధికారి దేవేందర్, మహిళా విభాగం అధ్యక్షురాలు వనం దుశ్యంతల, ఇంజినీరింగ్ విభాగం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పుట్ట పాండురంగయ్య తదితరులు పాల్గొన్నారు.

హిమాయత్‌నగర్, మార్చి 22:

నీటి వృథాను అరికట్టాలి

మణికొండ, మార్చి 22: ప్రతిఒక్కరూ నీటిని సమృద్ధిగా వాడుకోవాలని, నీటి వృథా అరికట్టాలని చైతన్య భారతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ కె.జగన్నాథరావు అన్నారు. ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని గండిపేట్‌లోని కళాశాలలో చైతన్య పరివృత, పర్యావరణ క్లబ్, నీటి సంరక్షణ, స్థిరమైన వినియోగ పద్ధతులపై అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా నీటి సంరక్షణపై బ్యానర్లు, ప్లకార్డులను ప్రదర్శిస్తూ అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ బాధ్యతాయుతంగా నీటి వృథాకాకుండా చూడాలని జగన్నాథరావు అన్నారు. భావితరాలకు మనం అందించే గొప్ప సంపద జల వనరులేనని పేర్కొన్నారు. వాటిని వృథా కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఫ్యాకల్టీ కోఆర్డినేటర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న డాక్టర్ కె.జగన్నాథరావు, తదితరులు

కార్పొరేటర్‌పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి

వెంగళరావునగర్, మార్చి 22: దళిత మహిళ శారదాబాయిని వేధింపులకు గురిచేయడమే కాకుండా అక్రమ కేసులు పెట్టిస్తానని బెదిరింపులకు పాల్పడుతున్న రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని దళిత సంఘాలు డిమాండ్ చేశాయి. శుక్రవారం మధురానగర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అంతకుముందు దళిత సంఘాల నాయకులు రహ్మత్‌నగర్ కూడలి వద్ద బాధితురాలికి మద్దతుగా నిరసన తెలిపారు. బుధవారం జీహెచ్‌ఎంసీ అధికారులు కూల్చివేతలు చేపట్టే క్రమంలో సీఎన్ రెడ్డి తన అనుచరులు భాస్కర్, ముబీన్, అహ్మద్ మరి కొంతమందితో వచ్చి తనను బెదిరింపులకు గురిచేశాడని ఆరోపించారు. తనకు అతనితో ప్రాణహాని ఉందని కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని శారదాబాయి ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు అందినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

మధురాగనర్ పోలీసుస్టేషన్‌లో దళిత సంఘాల నాయకులతో కలిసి ఫిర్యాదు చేస్తున్న శారదాబాయి

కమనీయం... శ్రీనివాసుడి కల్యాణం

జూబ్లీహిల్స్‌లోని అపోలో దవాఖాన ఆవరణలో వెంకటేశ్వరస్వామి ఆలయంలో 36వ వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగాయి. శుక్రవారం శ్రీనివాస కల్యాణం కమనీయంగా నిర్వహించారు. గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. అపోలో గ్రూప్ చైర్మన్ ప్రతాప్ సి రెడ్డి దంపతులతో పాటు వైస్ చైర్‌పర్సన్ ప్రీతారెడ్డి, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతారెడ్డి, భక్తులు పాల్గొన్నారు. పూజల అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.

- బంజారాహిల్స్, మార్చి 22:

అక్రమ మద్యం దుకాణాలపై దాడులు

31.74 లీటర్ల మద్యం స్వాధీనం.. ముగ్గురి అరెస్ట్

బండ్లగూడ, మార్చి 22: వివిధ ప్రాంతాల్లో అత్తాపూర్ పోలీసులు తనిఖీలను నిర్వహించి అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ముగ్గురిని అరెస్ట్ చేశారు. వారి నుంచి 31.74 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ వెంకటరామిరెడ్డి కథనం ప్రకారం.. పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లోని బెల్ట్‌షాపులను గుర్తించి దాడులు నిర్వహించామని పేర్కొన్నారు. ఈ దాడుల్లో లైసెన్స్‌లు లేకుండా మద్యాన్ని విక్రయిస్తున్న ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు ఆయన తెలిపారు. అక్రమంగా మద్యం విక్రయాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

ఆలోచనలు పంచుకుంటేనే విజ్ఞానం

కార్యక్రమంలో మాట్లాడుతున్న జేఎన్‌టీయూహెచ్ ప్రొఫెసర్ డాక్టర్ గోవర్ధన్

మణికొండ, మార్చి 22: విద్యార్థులు తమ ఆలోచనలు, అనుభవాలను వేదికలపై పంచుకుంటేనే తమ విజ్ఞానం మరింత పెరుగుతుందని జేఎన్‌టీయూహెచ్ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ.గోవర్ధన్ అన్నారు. శ్రీదేవి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో విద్ యూత్ 4.0 పేరుతో వార్షిక టెక్నికల్ ఫెస్ట్‌ను శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ గోవర్ధన్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.నర్మద హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. విద్యార్థుల నైపుణ్యాలను మెరుగుపర్చడంలో వ్యక్తుల మధ్య సంబంధాలను పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో డీన్ అకాడమిక్స్ డాక్టర్ కె.శివనాగిరెడ్డి, డాక్టర్ ఎస్.జగదీశ్, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు డాక్టర్ డి.మాధవి, ఎస్.మౌనశ్రీ, స్టూడెంట్ కోఆర్డినేటర్ సీహెచ్ దీక్షిత పాల్గొన్నారు.

వ్యవసాయ సాగు పెంచాలి: ఏడీఏ దివ్యజ్యోతి

నానాజీపూర్ గ్రామంలో రైతులకు సూచనలు చేస్తున్న ఏడీఏ దివ్యజ్యోతి

శంషాబాద్ రూరల్, మార్చి 22: వ్యవసాయ సాగు పెంచాలని వ్యవసాయశాఖ ఏడీఏ దివ్యజ్యోతి రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని నానాజీపూర్ గ్రామంలో రైతు శిక్షణ కేంద్రంతో పాటు రైతులు సాగుచేస్తున్న వ్యవసాయ పంటలను పరిశీలించారు. అనంతరం ఏడీఏ దివ్యజ్యోతి మాట్లాడుతూ.. గ్రామాల్లో వ్యవసాయ సాగును పెంచాలన్నారు. అందుకోసం రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు ఇస్తున్న సలహాలు, సూచనాలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని అన్నారు. వరి, కూరగాయాలు సాగు చేయడానికి ట్రైకోడర్మా, విరిడి, సూడోమోనాస్, ఫ్టోరిసెస్, జీవన ఎరువుల ప్రాముఖ్యతపై రైతులకు వివరించారు. రైతులు తక్కువ నీటితో అధికంగా సాగుచేసే మార్గాలను ఎంచుకోవాలని అన్నారు. నగరానికి అతిసమీపంలో ఉన్న శంషాబాద్ మండలంలో రైతులు వ్యవసాయ సాగును పెంచి.. పట్టణ ప్రజలకు అందించాలన్నారు. రైతులకు సైతం మార్కెట్ అద్భుతంగా ఉంటుందని వివరించారు. ఏఈ హిమబిందు, ఏఈవో విజయభారతి, రైతులు సింహారెడ్డితో పాటు పలువురు ఉన్నారు.

చిట్టి బుర్రల్లో గట్టి ఆలోచనలు

ఎగ్జిబిషన్‌లో నమూనాలను ప్రదర్శిస్తున్న చిన్నారులు

వెంగళరావునగర్, మార్చి 22: మేధస్సుకు పదును పెట్టడంతో చిట్టి బుర్రల్లో గట్టి ఆలోచనలు చిగురించాయి. రహమత్‌నగర్ డివిజన్ శ్రీరామ్‌నగర్‌లోని మహాజ్ఞాన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు తమ ప్రతిభను చూపారు. వాతావరణ, వాయు, ఆహార కాలుష్యంతో పాటు మానవ దేహ నిర్మాణం, అవయవాల పనితీరును చిన్నారులు చక్కగా విశదీకరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సయ్యద్ అయూబ్ అలీ, వైస్ ప్రిన్సిపాల్ సయ్యద్ వాహీదాబేగం, కేర్ టేకర్లు సయ్యద్ నవీద్ అలీ, సయ్యద్ సాబీర్ పాల్గొన్నారు.

ప్రతిఇంటికీ ఇంకుడు గుంతలు నిర్మించాలి

డిప్యూటీ కమిషనర్ సేవా ఇస్లావత్

జూబ్లీహిల్స్, మార్చి 22: నగర పాలక సంస్థ నిబంధనల ప్రకారం 300 గజాలపైబడిన గృహ ఆవరణలో విధిగా ఇంకుడుగుంత నిర్మాణం చేపట్టాలని 19వ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సేవా ఇస్లావత్ పేర్కొన్నారు. వర్షం నీటిని వృథాగా పోకుండా ఇంకుడు గుంతల ద్వారా భూగర్భ జలాలను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతను తీసుకోవాలన్నారు. శుక్రవారం యూసుఫ్‌గూడ సర్కిల్‌లో ఇంకుడు గుంతల సర్వే కార్యక్రమాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఇప్పటికే ఇంకుడు గుంతలు లేకుండా ఉన్న గృహాలలో తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ, జలమండలి సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ ఫిజికల్ డైరెక్టర్ సంజీవరావు మృతి

సంజీవరావు (ఫైల్)

హిమాయత్‌నగర్, మార్చి 22: హైదర్‌గూడలోని సెయింట్ పాల్స్ స్కూల్ మాజీ ఫిజికల్ డైరెక్టర్ కేవై సంజీవరావు(60) మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతూ శుక్రవారం తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య, కొడుకు, కుమార్తె ఉన్నారు. ఎంతోమంది విద్యార్థులను జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడారంగాల్లో రాణించేందుకు కృషి చేసిన సంజీవరావు మృతి చెందడం పట్ల పలువురు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దోమలగూడలోని ఆయన నివాసానికి వెళ్లి పలువురు నివాళులర్పించారు. తిరుమలగిరిలోని నంబర్-12 గ్యారీసన్ సిమెట్రీలో అంత్యక్రియలు చేయనున్నారు.

గొంతెండుతోంది..గుక్కెడు నీళ్లివ్వండి

జవహర్‌నగర్ బస్తీలో నీటికి కటకట

జవహర్‌నగర్‌లో వాటర్‌వర్క్స్ అధికారులతో కలిసి పర్యటిస్తున్న కార్పొరేటర్ దేదీప్య

వెంగళరావునగర్, మార్చి 22: గొంతెండుతోంది.. గుక్కెడు నీళ్లివ్వండంటూ వేడుకుంటున్నారు జనం. సూర్యుడు భగభగ మండుతుండటంతో దాహార్తితో ప్రజలు అల్లాడిపోతున్నారు. జవహర్‌నగర్ బస్తీలో నీటికి కటకట ఏర్పడింది. మండుటెండలు ఓవైపు.. మంచి నీటి ఎద్దడి మరోవైపుతో బస్తీవాసులు దాహార్తితో అలమటిస్తున్నారు. మంచి నీళ్లివ్వండి మహాప్రభో అని జనం వేడుకుంటున్నారు. తాగేటందుకు చుక్కనీరు లేక గొంతు తడారిపోతుందంటూ స్థానికులు వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్య దృష్టికి తెచ్చారు. దీంతో జలమండలి డీజీఎం వహాబ్, లైన్‌మెన్లతో కలిసి జవహర్‌నగర్ బస్తీలో పర్యటించారు. ప్రజల సమస్యను అడిగి తెలుసుకున్నారు. మంచినీటి సరఫరాను మెరుగుపర్చాలని, తాగునీటి ఎద్దడి లేకుండా చేయాలని కోరారు. బస్తీలో పేదలకు వాటర్ ట్యాంకర్ల ద్వారా ఉచితంగా నీటిని సరఫరా చేయాలని కార్పొరేటర్ దేదీప్య అధికారులను కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు అఫ్సర్, బాలు రజక తదితరులు పాల్గొన్నారు.

అత్తాపూర్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మహేందర్

నియామకపత్రాన్ని అందుకుంటున్న ఎస్.మహేందర్

అత్తాపూర్, మార్చి 22: అత్తాపూర్ డివిజన్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎస్.మహేందర్ నియమితులైయ్యారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చెల్లా నర్సింహారెడ్డి చేతుల మీదుగా మహేందర్‌కు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అత్తాపూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహేందర్ మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతిఒక్కరికీ అందేలా చూస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తాన చెప్పారు. తనపై ఎంతో నమ్మకంతో అత్తాపూర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించినందుకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, జిల్లా అధ్యక్షుడు చెల్లా నర్సింహారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సైన్స్ పరిశోధనలకు ప్రోత్సాహం

శంషాబాద్ రూరల్, మార్చి 22: సైన్స్ పరిశోధనలకు ప్రోత్సాహం ఇస్తున్నట్లు జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్‌రావు తెలిపారు. శుక్రవారం మండలంలోని పాలమాకులలో తెలంగాణ మోడల్ పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. 50కి పైగా విద్యార్థులు ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఆటోమోటిక్ ఫ్రిట్‌లైట్స్ అతితక్కువ ధర స్టెతస్కోప్, వెదర్ మానిటర్, సోలార్ వెహికల్, సోలార్‌రోటర్, ఫీల్డ్ ప్రొటెక్షన్ వైర్, మ్యాథ్స్‌మ్యూజిక్ లాంటి పరికరాలను ప్రదర్శించారని వివరించారు. ఉత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విష్ణుప్రియ, ఇండియా లిట్రసీ ప్రాజెక్టు ప్రతినిధులు కరుణాకర్, శ్రీనివాస్‌లతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న సైన్స్ అధికారి శ్రీనివాస్‌రావు, ప్రిన్సిపాల్ విష్ణుప్రియ

'పశుపోషణతోనే సుస్థిరత సాధ్యం'

వ్యవసాయ యూనివర్సిటీ, మార్చి 22: పశుపోషణ, ఉత్పాదకతలో భారత్ అగ్రస్థానంలో ఉండబోతుందని పీవీ నర్సింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టరర్ అదర్ సిన్హా అభిప్రాయపడ్డారు. శుక్రవారం రాజేంద్రనగర్ విస్తరణ విద్యాసంస్థ(ఈఈఐ) ఆడిటోరియంలో రాష్ట్రస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. (పీవీఎన్‌ఆర్ టీవీయూ), భారత జాతీయ ఉత్పాదక మండలి (ఎన్‌పీసీ)ఆధ్వర్యంలో సమగ్ర ఆర్థిక అభివృద్ధి అంశంపై చర్చ జరిగింది. ఆయన మాట్లాడుతూ.. సుస్థిర పశు ఉత్పాదకత పెంపొందిచడానిక సమీకృత వ్యవసాయ విధానాలను అవలంభించాలని అన్నారు. ఐసీఆర్వో న్యూఢిల్లీ మాజీ డైరెక్టర్ డాక్టర్ రాజీవ్‌రంజన్, జాతీయ ఉత్పాదక మండలి డైరెక్టర్ డాక్టర్ హేమంతకుమార్‌రావు, తిరుపతి పశువైద్య వర్సిటీ డాక్టర్ వెంకట శేషయ్య, ప్రసాద్, రఘునందన్, రిజిస్ట్రార్ జ్ఞానప్రకాశ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

అమీర్‌పేటలో శంకర్ దాదా

- పోలీసుల అదుపులో నకిలీ వైద్యుడు దిలీప్ కుమార్

వెంగళరావునగర్, మార్చి 22: అర్హత లేకున్నా వైద్యం చేస్తున్న శంకర్ దాదాను పోలీసులు కటకటాల వెనక్కి నెట్టారు. సరూర్‌నగర్‌కు చెందిన టి. దిలీప్‌కుమార్ చైనాలోని నాన్‌టాంగ్ వర్సిటీలో ఎంబిబిఎస్ చదివాడు. ప్రాక్టీస్ కోసం 8 ఏండ్ల కిందట హైదరాబాద్ వచ్చాడు. నిబంధనల ప్రకారం విదేశాల్లో వైద్య విద్యను అభ్యసించిన వారు స్వదేశంలో స్క్రీనింగ్ టెస్టులో పాస్ కావాల్సిందే. ఇందులో ఫెయిలయ్యాడు. కోఠిలోని రాష్ట్ర మెడికల్ కౌన్సిల్‌లో పనిచేసే సీనియర్ అసిస్టెంట్ కె.అనంతకుమార్ సహకారంతో చట్టవిరుద్ధంగా వేరే వైద్యుడి డేటాలోని అదే నంబర్‌తో దిలీప్ పేరు చేర్చాడు. దీంతో 2016లో యశోధలో వైద్యుడిగా చేరి రెండేండ్లు పనిచేశాడు. తర్వాత అమీర్‌పేట యాస్టర్ ప్రైమ్‌లో అత్యవసర విభాగంలో సీనియర్ రెసిడెంట్ డాక్టర్‌గా చేరాడు. సర్టిఫికెట్ల రెన్యువల్ ప్రాసెస్‌లో భాగంగా ప్రైమ్ దవాఖాన యాజమాన్యం పరిశీలించారు. అతడి సర్టిఫికెట్లపై అనుమానం రావడంతో లోతుగా దర్యాప్తు చేశారు. రెండేళ్ల కిందట రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రార్ హన్మంతరావు నకిలీ వైద్యులపై సీసీఎస్‌లో ఫిర్యాదు చేశారని, ఆ కేసులో దిలీప్ ఉన్నట్లు తెలిసింది. దీంతో యాస్టర్ ప్రైమ్ హెచ్‌ఆర్ ఎస్ ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు టి.దిలీప్ కుమార్‌ను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు.

IN THE ADJUDICATING OFFICERS OFFICE; TELANGANA STATE REAL ESTATE REGULATORY AUTHORITY, AT :: HYDERABAD..
COMPLAINT NO. 41/2021/TSRERA.
Between:
Sri. Boyenepally SriJayavardhan. ...Complainant.
And
Sri. P. Raja Rao and others. ... Respondents.
NOTICE
To,
Sri. P. Raja Rao, S/o. Late. P. Nagabhushanam, Aged: about 73 years, Occ: Business, R/o. C-44, Road No. 10, Film Nagar, Jubilee Hills, Hyderabad, Telangana-500096.
Whereas my client, Sri. Boyenepally SriJayavardhan has filed a complaint against you, M/s. Sri Sai Ram Projects Limited and M/s. Vasavi Realtors LLP, before the Adjudicating Officer, TS RERA, at Hyderabad by way of Complaint No. 41/2021/TSRERA, praying the Hon'ble Authority to direct the respondent No. 3 to allot an extent of 3,57,200 Sq. Ft., of super built up area in Vaasavi Lake City-East and Vaasavi Lake City-West, to the complainant. In the above case, you are arrayed as respondent No. 1. The Hon'ble Authority by order dated: 02.02.2024 ordered notice to respondent No. 1 and permitted the complainant to take out notice by substituted summons by paper publication and to file proof of service and posted the matter to **01.04.2024, at 02.30** PM. Therefore, take notice that the above Complaint No. 41/2021/TSRERA on the file of the Adjudicating Officer, TSRERA, at Hyderabad is posted to 01.04.2024 and you are required to make your appearance either in person or through an advocate, failing which appropriate orders would be passed, by the above said Authority.
"BY ORDER OF THE COURT"
Sd/- **ETOORU POORNACHANDER RAO** Advocate.
(Counsel for the Complainant)
Flat No.104, Golden Green Apartment, Govt.Officers Colony, Erramanzil, Punjagutta, Hyd,Telangana -500082.
Email: etooru@enslawassociates.com
Mobile No.+91-9705333770